SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 151 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | గురువారం 20-08-2026

## కూటమి కుట్రలను ఎదుర్కొంటూ యుద్ధం చేయాలి

### ఎన్నికలకు సిద్ధం కావాలి: జగన్

- స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు సిద్ధం కావాలని.. గెలుపే లక్ష్యంగా పని చేయాలని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు.
- బుధవారం ఆయన.. రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నేతలతో సమావేశం నిర్వహించారు.
- నియోజకవర్గ ఇంఛార్జి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు సిద్ధం కావాలని.. గెలుపే లక్ష్యంగా పని చేయాలని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మిగతా 2లో

## వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో లైసెన్స్‌డ్ సర్వేయర్‌ల సమస్యలపై బీఆర్ఎస్ గళమెత్తుతుంది



ప్రజా పాలన కాదు.. ప్రజా కంటక పాలన

22 ఏ వివాదం..రేవంత్‌కు సంబంధం లేకపోతే పొంగులేటిని భర్తరఫ్ చేయాలి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇద్దరు లైసెన్స్‌డ్ సర్వేయర్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇద్దరు లైసెన్స్‌డ్ సర్వేయర్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు హరీశ్ రావు ఆవేదన వ్యక్తంచేశారు. మిగతా 2లో

## 37 డిగ్రీ కాలేజీలకు కొత్త భవనాలు.. 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలు

### రాష్ట్రంలో 37 డిగ్రీ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తాం

- 175 నియోజకవర్గాల్లో మోడల్ గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రణాళిక
- ఆళ్లగడ్డ కాలేజీకి కొత్త భవనం, కడప లైబ్రరీ 9 నెలల్లో పూర్తి చేస్తామని హామీ
- అమరావతిలో ప్రపంచస్థాయి సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటుకు సన్నాహాలు
- విశాఖ, రాయలసీమల్లోనూ ౧ భారీ జోనల్ గ్రంథాలయాల నిర్మాణం
- 'విశాఖపట్నం' ఇక 'ఏఐ పట్నం'..

డేటా సెంటర్లపై అనుమానాలు వద్దు: మంత్రి లోకేశ్



రాష్ట్రంలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇందులో భాగంగా సొంత భవనాలు లేని 37 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తామని విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మిగతా 2లో

## క్షమాపణ కాదు... కనీసం ఒప్పుకున్నారా?




- నిషేధిత భూముల జాబితా విషయంలో జరిగిన తప్పును ఒప్పుకుని తాము సరిదిద్దుతున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కానీ బీఆర్ఎస్ నేతలు క్షమాపణలు చెప్పడం కాదు కదా... కనీసం చేసిన తప్పులను ఎప్పుడైనా అంగీకరించారా అని ప్రశ్నించారు.
- పదేళ్ల ధరణి తప్పిదాలను అంగీకరించే ధైర్యం ఆ పార్టీ నేత హరీశ్‌రావుకు ఉందా అని నిలదీశారు.

నిషేధిత భూముల జాబితా విషయంలో జరిగిన తప్పును ఒప్పుకుని తాము సరిదిద్దుతున్నామని మిగతా 2లో

## ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం నా రాజకీయ జీవితంలో చూడలేదు

### వైసీపీ హయాంలో.. గ్రూప్-1 పరీక్షల్లో భారీ అక్రమాలు

- వెలిగొండ నిర్వాసితులకు సీఎం చంద్రబాబు భరోసా..
- మరో రూ.200 కోట్ల పరిహారం విడుదల
- వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మరో రూ.200 కోట్ల పరిహారం
- బాధితులకు శాసనసభ ప్రాంగణంలో చెక్కు అందించిన సీఎం చంద్రబాబు
- ఇప్పటివరకు నిర్వాసిత కుటుంబాలకు మొత్తం రూ.518 కోట్లు చెల్లింపు
- త్యాగాలు చేసిన నిర్వాసితులకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి హామీ
- ఏడు పునరావాస కాలనీల్లో వేగంగా మౌలిక వసతుల కల్పన
- ప్రజాసమస్యలపై అసెంబ్లీ వేదికగా చర్చిస్తేనే విలువ ఉంటుందన్న చంద్రబాబు
- వైసీపీ నేతలు అసెంబ్లీకి రాకుండా తప్పించుకోవడం వింతగా ఉందని వ్యాఖ్య



శాసనసభ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయించిన వైసీపీ అధినేత జగన్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమరావతిలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడిన సీఎం... ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం తన సుదీర్ఘ రాజకీయ జీవితంలోనే ఎన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాసమస్యలపై అసెంబ్లీ వేదికగా చర్చిస్తేనే వాటికి సరైన గుర్తింపు, విలువ ఉంటాయని, మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్లపై చంద్రబాబు మరో ముందస్తు కుట్ర



- 34 శాతం రిజర్వేషన్లపై రేపు కోర్టుకు వెళ్లేది ఆయనే
- బీసీ రిజర్వేషన్లపై మరోసారి చంద్రబాబు దప్పు
- 2019లోనే జగన్ 34 రిజర్వేషన్ల జీవో ఇవ్వలేదా?
- దీనిపై కోర్టుకెళ్లింది చంద్రబాబు మనిషి కాదా?
- మరోసారి బీసీల్ని మభ్యపెట్టే ప్రయత్నాలు

స్దానిక సంస్ధల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతున్నట్లు వెన్నుపోటు పార్టీ అధినేత చంద్రబాబు డప్పు కొట్టుకోవడం దారుణమని, గతంలో జగన్మోహన్ రెడ్డి గారి హయాంలోనే 34 శాతానికి రిజర్వేషన్లు పెంచితే, వాటిపై తన మనుషులతో పిటిషన్లు వేయించి అడ్డుకున్న ఘనత ఆయనదేనని వైఎస్సార్సీపీ నేత, మిగతా 2లో

## డీఎంకే నేతల అవినీతి వివరాలు నా దగ్గర ఉన్నాయి: సీఎం విజయ్


- ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు.
- గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు.
- డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు.



ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. మిగతా 2లో

## మన సమస్యలకు పరిష్కారం వాషింగ్టన్ నుంచి కాదు, ఢిల్లీ నుంచే వస్తుంది

- శ్రీనగర్‌లో ఒమర్ అబ్దుల్లాతో భేటీ కానున్న సెర్గియో గోర్
- జమ్ముకశ్మీర్ సమస్యలను కేంద్రమే పరిష్కరిస్తుందన్న ఒమర్ అబ్దుల్లా
- సెర్గియో చెప్పే విషయాలను వినడానికే ప్రాధాన్యతను ఇస్తానని వెల్లడి



భారత్‌లో అమెరికా రాయబారిగా వ్యవహరిస్తున్న సెర్గియో గోర్ శ్రీనగర్‌లో జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో భేటీ కానున్నారు. ఈ సమావేశానికి మిగతా 2లో

## సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కాదు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని నడుపుతున్నడు



- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడపడం లేదని, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నడుపుతున్నాడని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జీవన్‌రెడ్డి విమర్శించారు.
- ఈ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని మండిపడ్డారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడపడం లేదని, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నడుపుతున్నాడని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జీవన్‌రెడ్డి విమర్శించారు. ఈ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన సోదరులు అనుముల తిరుపతిరెడ్డి, కొండల్ రెడ్డి, జగదీష్ రెడ్డి, కృష్ణారెడ్డి, భూపాల్ రెడ్డి డైరెక్టర్‌లు మిగతా 2లో

## బాంచన్ దొర.. ఇక వద్దు

### రాష్ట్రంలో 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు..

- ఛత్రపతి శివాజీలాగే పాపన్నగౌడ్.
- ప్రజా ప్రభుత్వంలో మంచి, చెడు.. ఏమున్నా మాట్లాడుకొని ముందుకు వెళదామని, ఈ ప్రభుత్వం అందరిదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.
- ప్రజా ప్రభుత్వం పోయి.. మళ్లీ దొరల గడీల ముందు 'బాంచన్ దొరా..' అనే పరిస్థితి రావద్దన్నారు.
- ఆనాడు డీఎస్, వైఎస్‌ల కాంబినేషన్‌లో వరుసగా రెండుసార్లు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్లే.. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌తో తన కాంబినేషన్‌లో 2029లోనూ రాష్ట్రంలో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.
- ఇందుకోసం గౌడన్నలందరూ సహకరించాలని కోరారు.మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 376వ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు.



ప్రజా ప్రభుత్వంలో మంచి, చెడు.. ఏమున్నా మాట్లాడుకొని ముందుకు వెళదామని, ఈ ప్రభుత్వం అందరిదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం పోయి.. మళ్లీ దొరల గడీల ముందు 'బాంచన్ దొరా..' అనే పరిస్థితి రావద్దన్నారు. ఆనాడు డీఎస్, వైఎస్‌ల కాంబినేషన్‌లో వరుసగా రెండుసార్లు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్లే.. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌తో తన కాంబినేషన్‌లో 2029లోనూ రాష్ట్రంలో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇందుకోసం గౌడన్నలందరూ సహకరించాలని కోరారు.మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 376వ జయంతి సందర్భం గా ట్యాంక్‌బండ్‌పై మిగతా 2లో

## కాంగ్రెస్, ఎంఐఎంలను దేశం నుంచి తరిమికొట్టాలి



- సోనియాగాంధీ ముందు 'వందేమాతరం' చరిత్ర తెలుసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు.
- దేశం మారితే సరిపోదు.. దేశం విలువలు, సంస్కృతి, చరిత్ర తెలుసి ఉండాలని సోనియాను ఉద్దేశించి కామెంట్ చేశారు.
- వారి పార్టీ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదని.. ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అంటూ బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

సోనియాగాంధీ ముందు 'వందే మాతరం' చరిత్ర తెలుసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజ మెత్తారు. కరీంనగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. దేశం మారితే సరిపోదు.. దేశం విలువలు, సంస్కృతి, చరిత్ర తెలుసి ఉండాలని సోనియాను ఉద్దేశించి కామెంట్ చేశారు. వారి పార్టీ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదని.. ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అంటూ బండి సంజయ్ ఎద్దేవా చేశారు. మిగతా 2లో

సీమకిరణం
కర్నూలు నంద్యాల
తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



# జర్నలిజంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది

కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

అందరికీ అండగా ఉంటానన్న ఎంపీ









**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 19, (సీమకిరణం న్యూస్) :** జర్నలిజంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు అన్నారు. బుధవారం ఆంధ్ర ప్రదేశ్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ (ఏపీపీజేఏ) జిల్లా అధ్యక్షుడు ఎన్ సుధాకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని మీడియా రూం ముందు ఏర్పాటు చేసిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు తో పాటు ఐ అండ్ పీఆర్ డీడీ జయమ్మ, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహేష్ గౌడ్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షులు ఈ. ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సమితి సభ్యులు వైవీ కృష్ణారెడ్డి, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి పాల్గొన్నారు. ముందుగా ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి ఎంపీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జర్నలిజంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదన్నారు. జర్నలిస్టులు రాసే వార్తలకు ఫోటో ప్రాణం అన్నారు. ఒక్క ఫోటో వార్త మొత్తం చెప్పేస్తుందని, అంతేకాక కోట్లాది మందిని కూడా కదిలిస్తుందని చెప్పారు. ప్రపంచం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నా.. ఫోటో జర్నలిస్టులకు మాత్రం విలువ తగ్గదన్నారు. మంచి ఫోటోలు తీసే వారికి ఎప్పటికీ సమాజంలో, మీడియాలో ఆదరణ ఉంటుందన్నారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు కూడా ప్రధాని ఫోటో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యం ఇస్తారని, వారు ఫోటోలు తీసుకొని వెళ్లిన తర్వాతే మిగతా కార్యక్రమాలు మొదలవుతాయన్నారు. కర్నూలు లో కూడా చాలా మంది సీనియర్ ఫోటో జర్నలిస్టులు రాయలసీమ దుర్భిక్షం, కరువు, కాటకాలపైన, వరదలు, సమస్యలు, ఇబ్బందులు, అవినీతి, అక్రమాల పైన ఎన్నో ఫోటోలు తీయడం జరిగిందన్నారు. ఎంతో మందికి ఉత్తమ జర్నలిస్టుగా అవకాశం లభించిందన్నారు. కనుక జర్నలిస్టులకు, ఫోటో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానన్నారు. అలాగే రైల్వేలలో జర్నలిస్టులకు రాయితీ ఉండేదని, కరోనాలో అది రద్దు చేసినట్లు తన దృష్టికి తెచ్చారని, తప్పకుండా ప్రధాని దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. అనంతరం సీనియర్ ఫోటో గ్రాఫర్స్ ను ఎంపీ, డీడీ ఘనంగా సన్మానించారు. అలాగే ఫోటో జర్నలిస్టులు ఎంపీ, డీడీని, ఏపీయూడబ్ల్యూజే నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష, కార్యదర్శులు చిన్న నాగేశ్వర రావు, బీ మల్లికార్జున, నాయకులు హరికృష్ణ, ఏపీ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ఎండీ రఫీ, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు రైల్వే రాయితీ విషయం ప్రధాని దృష్టికి తీసుకెళతా

అమలయ్యేందుకు తప్పకుండా కృషి చేస్తా

ఎంపీ బస్తిపాటి నాగరాజు

ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఎంపీకి వినతి పత్రం అందజేత



**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 19, (సీమకిరణం న్యూస్) :** కరోనా సమయంలో రద్దు చేసిన జర్నలిస్టు రైల్వే రాయితీని పునరుద్ధరించాలని ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈఎన్.రాజు, రాష్ట్ర సమితి సభ్యుడు వైవీ కృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సమితి సభ్యులు వైవీ కృష్ణారెడ్డి, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి కోరారు. ఈ మేరకు కర్నూలు జిల్లా కేంద్రంలోని సమాచార శాఖ కార్యాలయ ఆవరణలో బుధవారం జరిగిన ప్రపంచ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1959 నుంచి జర్నలిస్టులకు రైల్వే ప్రయాణ ఛార్జీల 50 శాతం రాయితీ అప్పటి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తూ వచ్చిందన్నారు. 2010 లో జర్నలిస్టులతో పాటు వారి భార్య, పిల్లలకు కూడా రాయితీని వర్తింపజేశారన్నారు. అయితే కరోనా సమయం లో జర్నలిస్టుల తో పాటు అందరికి రాయితీలు రద్దు చేశారన్నారు. అయితే కరోనా తగ్గిన తర్వాత ఒక్క జర్నలిస్టు రాయితీ మాత్రం రద్దు నుంచి మినహాయింపునకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రధానితో చర్చించి రైల్వే రాయితీ తిరిగి కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఎంపీ స్పందిస్తూ.. జర్నలిస్టుల రైల్వే రాయితీ సమస్యను ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళతానని, 20వ తేదీ సికింద్రాబాద్ లో కేంద్ర మంత్రులు, ఎంపీలతో కీలక సమావేశం ఉందని, ఈ విషయాన్ని అక్కడ ప్రస్తావించి న్యాయం చేకూరేలా ప్రయత్నం చేస్తానని హామిచ్చారు. జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులు కూడా కూటమి చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఎంపీని కలిసిన వారిలో నగర అధ్యక్ష, కార్యదర్శులు చిన్న నాగేశ్వర రావు, బీ మల్లికార్జున, నాయకులు హరికృష్ణ, ఏపీ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ఎండీ రఫీ, జిల్లా అధ్యక్షుడు ఎన్ సుధాకర్, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పాండురంగ స్వామి గోశాలకు వరి గడ్డి గ్రాసం అందజేసిన హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ.


మానవత్వంతో ముందడుగు.. గోశాలకు వరిగడ్డి గ్రాసం



**వెల్దుర్తి, ఆగస్టు 19, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా పెద్ద టేకూర్ గ్రామ సమీపంలో వెలసిన పుణ్య క్షేత్రము శ్రీరుక్మిణీ పాండురంగ స్వామి దేవస్థానం గోశాలలో గోవుల పోషణ నిమిత్తం ఐదువేల రూపాయలు విలువ చేసే వరిగడ్డి మరియు పోషకాలు వుండే దానను గోశాల నిర్వాహకులు శివ జీవైక్య మఠాధిపతి ఎల్లప్ప స్వామి కి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ హిందీ పండిట్ స్వయంప్రభ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కొరపోలు నాగేంద్ర ప్రసాద్ గోమాతలకు ఈ ఆర్థిక సహాయం నా ద్వారా అందించారని, ఈ సంవత్సరం వర్షాలు అసలు కురవక పోవడంతో గోవులకు పచ్చగడ్డి లేకుండా పోయిందని. పరమ పూజ్య నీయమైన గోవులు ఆకలితో వుండడం చాలా బాధాకరమని, ప్రతి ఒక్కరూ తమ వంతుగా చేతనైనంత సహాయం గోశాల లకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ జీవైక్య మఠాధిపతి ఎల్లప్ప స్వామి, హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ స్వయంప్రభ, హరి సింహ నాయుడు, వైద్యం రామనాయుడు పాల్గొన్నారు.

# ఆపిల్ ప్రియులకు గుడ్‌న్యూస్..

## ఐఫోన్ 17 ప్రోపై రూ.39,000 తగ్గింపు.. బెస్ట్ డీల్..!



ఎక్స్ఛేంజ్‌కు అర్హత ఉన్న ఐఫోన్ 15 కలిగి ఉండి, ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ఉన్న కొనుగోలుదారులకు, ఈ డీల్ ఐఫోన్ 17 ప్రో ప్రారంభ ధరను గణనీయంగా తగ్గించగలదు. అయితే, ఎక్స్ఛేంజ్‌కు అర్హత లేని ఫోన్ ఉన్న. ఏదైనా ఆపిల్ యూజర్ ఐఫోన్ 17 ప్రో కొనాలని ప్లాన్ చేస్తుంటే ఈ వార్త వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. నిజానికి ఐఫోన్ 17 ప్రో ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్‌లో రూ.93,900 ప్రభావవంతమైన ధరకు అందుబాటులో ఉంది. దీనితో దాని 256+దీ మోడల్, దాని జాబితా ధర కంటే రూ.39,000 తక్కువకే లభిస్తోంది. ఈ డీల్‌లో ఎక్స్ఛేంజ్ ఆఫర్లు, బ్యాంక్ డిస్కౌంట్లు రెండూ ఉండటం వల్ల మొత్తం ధర మరింత తగ్గింది. ఫ్లిప్‌కార్ట్‌లో ఐఫోన్ 17 ప్రో 256+దీ ధర ప్రస్తుతం రూ.1,32,900. అయితే దీని మునుపటి జాబితా ధర రూ.1,34,900గా ఉండేది. అదనంగా పేజీలో రూ.2,000 అదనపు తగ్గింపు కూడా ఇప్పటికే వర్తింపజేసినట్లు కనిపిస్తోంది.

### రూ.93,900కు ఐఫోన్ 17 ప్రోను ఎలా కొనాలి?

ఈ డీల్‌లో అతిపెద్ద ప్రయోజనం ఎక్స్ఛేంజ్ ఆఫర్ నుండి వస్తోంది. ఫ్లిప్‌కార్ట్ ప్రస్తుతం ఆపిల్ ఐఫోన్ 15పై గరిష్టంగా రూ.30,000 వరకు ఎక్స్ఛేంజ్ విలువను చూపిస్తోంది. దీనితో ఐఫోన్ 17 ప్రో ప్రభావవంతమైన ధర రూ.1,02,900కు తగ్గుతుంది. కొనుగోలుదారులు ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ఆఫర్‌ను ఉపయోగించుకోవచ్చు. దీని ద్వారా రూ.9,000 అదనపు తగ్గింపు లభిస్తుంది. ఈ రెండు ఆఫర్‌లను వర్తింపజేసినప్పుడు ప్రోడక్ట్ పేజీలో చూపిన అసలు ధర రూ.93,900కి తగ్గుతుంది. అయితే, కొన్ని షరతులు నెరవేరితేనే రూ.93,900 ధరను పొందవచ్చని గమనించడం ముఖ్యం. మార్పిడి సమయంలో పాత ఫోన్ పరిస్థితి, దాని అర్హతను బట్టి అందుకునే ధర ఎక్కువ లేదా తక్కువగా ఉండవచ్చు. అయితే రూ.9,000 అదనపు తగ్గింపును పొందాలంటే, మీకు వర్తించే ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ఆఫర్ తప్పనిసరిగా ఉండాలి.

### ఐఫోన్ 17 ప్రో స్పెసిఫికేషన్లు

ఐఫోన్ 17 ప్రో 6.3-అంగుళాల ఆజాజుణ డిస్‌ప్లేను కలిగి ఉంది. ఆపిల్‌ఘా19 చిప్, సిక్స్-కోర్ జూఖతో పనిచేస్తుంది. దీని 256+దీ మోడల్‌లో 48పీూ సెన్సార్‌తో ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ ఉండగా, ఫ్రంట్ కెమెరా 18పీూగా ఉంది. ఈ ఫోన్‌లో 3,988హూఘ్త్ర బ్యాటరీ ఉంది. ఇది ఆపిల్ ఒక సంవత్సరం పరిమిత వారంటీతో వస్తుంది. ఈ ఉత్పత్తికి ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్‌లో 4,580 రేటింగ్‌ల ఆధారంగా 4.7 స్టార్ల రేటింగ్ ఉంది.

# చదివింది 5వ తరగతే.. కట్ చేస్తే రూ. 11,000 కోట్ల అధిపతి! లలితా జ్యువెలరీ ఓనర్ సక్సెస్ స్టోరీ

ఎం. కిరణ్ కుమార్ జైన్ ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో ఒక ఆర్థికంగా వెనుకబడిన కుటుంబంలో జన్మించారు. ఆయన తన తల్లిదండ్రులకు ఎనిమిదవ సంతానం. కుటుంబ ఆర్థిక పరిస్థితి కారణంగా ఆయన చదువు కొనసాగించడం కష్టమైంది. ఆయన ఐదవ తరగతి తర్వాత బడి మానేశారు. ఈ బంగారు వెలుగు కేవలం పెద్ద వ్యాపారవేత్తలు, పెద్ద పెట్టుబడిదారులకే పరిమితం కాదు. కేవలం కూలీగా మొదలై, వేల కోట్ల రూపాయల విలువైన వ్యాపారాలుగా ఎదిగిన కథలు కూడా ఉన్నాయి. లలితా జ్యూవెలరి ఎండీ ఎం. కిరణ్ కుమార్ జైన్ కథ కూడా అలాంటిదే. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన కిరణ్.. ఐదవ తరగతి వరకు మాత్రమే చదువుకున్నారు. 12 ఏళ్ల వయసులో కుటుంబాన్ని పోషించడానికి అతను నగల మార్కెట్‌లో పని చేయాల్సి వచ్చింది. ఆ సమయంలో ఇదే బాలుడు భవిష్యత్తులో దక్షిణ భారతదేశంలోని ప్రముఖ నగల వ్యాపారులలో ఒకరిగా ఎదుగుతాడని కొద్దిమంది మాత్రమే ఊహించి ఉంటారు. ఎం. కిరణ్ కుమార్ జైన్ ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో ఒక ఆర్థికంగా వెనుకబడిన కుటుంబంలో జన్మించారు. ఆయన తన తల్లిదండ్రులకు ఎనిమిదవ సంతానం. కుటుంబ ఆర్థిక పరిస్థితి కారణంగా ఆయన చదువు కొనసాగించడం కష్టమైంది. ఆయన ఐదవ తరగతి తర్వాత బడి మానేశారు. చిన్న వయసులోనే ఆయన నెల్లూరు నగల మార్కెట్‌లో పనిచేయడం ప్రారంభించారు. కుటుంబాన్ని పోషించడానికి ఆయన చిన్న వయసులోనే పని చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆయన బంగారు వ్యాపారాన్ని నిశితంగా అర్థం చేసుకుని, క్రమంగా అందులో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన పోరాట గాథను అనేక మీడియా నివేదికలు ఒక పేదరికం నుండి సంపన్నతకు ఎదిగిన కథగా అభివర్ణించాయి. కుమార్ తన చిన్ననాటి కష్టాల గురించి బహిరంగంగా మాట్లాడారు. ఒక ఇంటర్వ్యూలో, తాను పేదరికాన్ని దగ్గరగా అనుభవించానని, పెళ్లికి హాజరు కావాల్సి వచ్చినప్పుడు కొన్నిసార్లు స్నేహితుడి టీ-షర్టును అరువుగా తీసుకోవాల్సి వచ్చేదని ఆయన గుర్తుచేసుకున్నారు. కిరణ్ కుమార్‌కు వ్యాపారం ప్రారంభించడానికి పెట్టుబడి లేదు. అందువల్ల, అతని తల్లి తన నాలుగు బంగారు గాజులను అతనికి ఇచ్చింది. అతను ఆ గాజులతోనే వ్యాపారం మొదలుపెట్టాడు.

### నెల్లూరులో తయారు చేసి..

ఇదే కాలంలో ఆయన ఒక అవకాశాన్ని గమనించారు. నెల్లూరులో తయారైన ఆభరణాలు చెన్నై, హైదరాబాద్ వంటి పెద్ద మార్కెట్లకు సరఫరా అవుతుండటంతో కుమార్ తన ఉత్పత్తులను నేరుగా చెన్నైకి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. కిరణ్ వాటిని చెవిపోగులుగా చేయించుకుని అమ్మాడు. ఆ రాత్రి అతను చెన్నైలోని టి. నగర్‌లో ఉన్న లలిత జ్యువెలరీకి వెళ్ళాడు. అక్కడ అతను ఎం.ఎస్. కందస్వామి పిళ్ళైని కలిశాడు. కిరణ్ తాను తయారు చేసిన చెవిపోగులను అతనికి చూపించాడు. కందస్వామికి ఆ డిజైన్ నచ్చింది. ఆర్డర్లు వెల్లువెత్తడం ప్రారంభించాయి. కిరణ్ త్వరగా తన ఆభరణాల సరఫరా వ్యాపారాన్ని విస్తరించాడు. ఆంధ్రప్రదేశ్‌తో సహా దక్షిణ భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు ఆభరణాలను సరఫరా చేయడం ప్రారంభించారు.

### ఫిబ్రవరి 24, 1999న కథ మొత్తం మారిపోయింది:

కిరణ్ కుమార్ జీవితంలో అతిపెద్ద మలుపు 1999 ఫిబ్రవరి 24న వచ్చింది. ఆ సమయంలో లలిత జ్యువెలరీ యజమాని అయిన కందస్వామి పిళ్ళై తీవ్రమైన అప్పుల్లో కూరుకుపోయారు. ఆ వ్యాపారం కుప్పకూలే అంచున ఉంది.కిరణ్ కుమార్ అప్పటికే ఉన్న వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆయన కంపెనీ అప్పులను తీర్చడంలో సహాయపడి, వ్యాపారాన్ని చేపట్టారు. తాను లలిత జ్యువెలరీకి అసలు వ్యవస్థాపకుడిని కాదని కిరణ్ కుమార్ స్వయంగా పదేపదే స్పష్టం చేశారు. ఆయన బ్రాండ్ పేరుకు అదనంగా 'ఎ' చేర్చి, లలితా జ్యువెలరీ పేరుతో అప్పటికే ఉన్న వ్యాపారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

### వ్యాపారం టోకు వ్యాపారం నుండి చిల్లర వ్యాపారానికి విస్తరించింది.

ప్రారంభంలో కిరణ్ కుమార్ వ్యాపారం ప్రధానంగా టోకు ఆభరణాల సరఫరాపై దృష్టి సారించింది. ఆ తర్వాత అతను చిల్లర వ్యాపార రంగంలోకి ప్రవేశించాలని నిర్ణయించుకున్నాడు. ఒక చిన్న వ్యాపారంగా ప్రారంభమైనది. అతి త్వరగా దక్షిణ భారతదేశం అంతటా విస్తరించింది. తక్కువ తయారీ ఖర్చులు, ధరలలో పారదర్శకత, వినియోగదారు-కేంద్రీకృత వ్యాపార పద్ధతుల కారణంగా ఆ కంపెనీ గుర్తింపు పొందింది. అది తయారీకి కూడా ప్రాధాన్యతనిచ్చింది. 2024 నాటికి ఆ కంపెనీకి 53 షోరూమ్‌లు, సుమారు 32,000 మంది ఉద్యోగులు ఉన్నారు.

### నేడు ఈ వ్యాపారం విలువ వేల కోట్ల రూపాయలు:

గత కొన్నేళ్లుగా వ్యాపారంలో వేగవంతమైన వృద్ధిని కంపెనీ ఆర్థిక గణాంకాలు సూచిస్తున్నాయి. 2026 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నిర్వహణ ఆదాయం సుమారుగా రూ.25,024 కోట్లుగా ఉంది. పన్ను తర్వాత లాభం సుమారుగా రూ.1,010 కోట్లుగా ఉంది. లలిత జ్యువెలరీ మార్ట్ ఐపీఓ కూడా మార్కెట్లో ఆదరణ పొందుతోంది. ఈ ఐపీఓ 2026 ఆగస్టు 17న ప్రారంభమై 2026 ఆగస్టు 19న ముగుస్తుంది. దీని ధరల శ్రేణి ఒక్కో షేరుకు రూ.190 నుండి రూ.201 మధ్య ఉంది. లాట్ సైజు 74 షేర్లు కాగా, ఇష్యూ పరిమాణం సుమారుగా రూ.1,700 కోట్లుగా ఉంది.

### విజయానికి సూత్రం ఏమిటి?

కిరణ్ కుమార్ తక్కువ ధరలకు, వినియోగదారుల నమ్మకానికి తన వ్యాపార ప్రాధాన్యతలుగా నిలిచారు. తక్కువ తయారీ ఖర్చులు, ధరల పారదర్శకత ఆధారంగా కంపెనీ కీర్తిని నిర్మించారు. ఆయన అంతర్గత తయారీకి, దక్షిణ భారతదేశం అంతటా బలమైన నెట్‌వర్క్‌కు కూడా ప్రాధాన్యతనిచ్చారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ ఎంపీడీవో శ్రీనివాసరావు



**ప్యాపిలి, ఆగస్టు 19 (సీమ కిరణం న్యూస్):** ప్యాపిలి మండలంలోని జలదుర్గం జెడ్పీ హైస్కూల్‌లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని బుధవారం ఎంపీడీవో శ్రీనివాసరావు తనిఖీ చేసి. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం రానున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, పంచాయతీ అభివృద్ధి అధికారి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల జాబితా నమోదు ప్రారంభం

పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు





**ప్యాపిలి, ఆగస్టు 19 (సీమ కిరణం న్యూస్):** పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల వివరాల సేకరణ, ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియను ప్రారంభించినట్లు పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు తెలిపారు. ఇందులో భాగంగా సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించనున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 18 నుంచి 22వ తేదీలోగా డోర్ టు డోర్ సర్వేను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు కులం వివరాలు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు సర్వే సిబ్బందికి అవసరమైన సమాచారాన్ని అందించి సహకరించాలని నాగేశ్వరరావు కోరారు. పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్ల వివరాల నమోదు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరుకి జైలు శిక్ష,ఒకరికి జరిమానా



**డోన్ టౌన్, ఆగస్టు 19,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలో ముగ్గురు కి మద్యం సేవించి వాహనం నడిపిన వారికి జైలు శిక్ష విధించడం జరిగింది. పట్టణంలో సీ.ఐ ఇంతియాజ్ భాష ప్రకటనలో తెలియజేశారు. డోన్ కోర్టులో మెజిస్ట్రేట్ ఎస్. నూరుల్లా విచారణకు వచ్చిన డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ముగ్గురికి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో రెస్పాండెన్స్ అయిన ,జరుకు రవిశేఖర్ రెడ్డి కుమ్మరిపాలెం వీధి , భవానిపురం, విజయవాడ టౌన్, అనునతనికి ఏడు రోజులు జైలు శిక్ష . ఎం . శ్రీనివాసులు నాయుడు, పాతపేట డోన్ టౌన్ , అనునతనికి మూడు రోజులు జైలు శిక్ష. జి .శ్రీరాములు చిగురుమాంపేట, డోన్ టౌన్, అనునతనికి పదివేల జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడపటం ఒక తీవ్రమైన నేరం. ఇలాంటి చర్యలకు డ్రైవరు ప్రాణాలతో పాటు అమాయక ప్రజలు ప్రాణాలను కూడా ప్రమాదంలోనికి నేడతాయి. ఎవరు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించిన వారిపై తక్షణ మే కేసులు నమోదు చేసి, కోర్టు ముందు హాజరపరుస్తారు. మద్యం తాగి వాహనం నడపడం వలన భారీ జరిమానాలు, జైలు శిక్ష తప్పవు. రోడ్డు ప్రమాదాలు పెరగకుండా ఉండాలంటే ప్రజలందరూ చట్టాన్ని కచ్చితంగా పాటించాలి. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే వారి పై డోన్ టౌన్ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం ఎలాంటి వెనుకడుగు వేయరు. ప్రజలందరూ తమ ప్రాణాల రక్షణ కోసం ఇతరుల ప్రాణాల రక్షణ కోసం మద్యం సేవించి వాహనాలు నడపరాదని గట్టిగా హెచ్చరిస్తున్నాము.

# వివాహ వేడుకలో

ఏపీ ఎస్ఎస్ డీసీఎల్ ఛైర్మన్ మన్నె సుబ్బారెడ్డి





**ప్యాపిలి, ఆగస్టు 19 (సీమ కిరణం న్యూస్):** ప్యాపిలి మండలం బురుగల గ్రామంలో వివాహ వేడుకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీఎల్) ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి హాజరయ్యారు. టీడీపీ నాయకులు గంగరాజు యాదవ్ ఆహ్వానం మేరకు గ్రామానికి చేరుకున్న ఆయన.. లింగమయ్య కుమారుడు గంగరాజు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం బురుగుల గ్రామానికి చెందిన కీ.శే. కాటం రామకృష్ణారెడ్డి కుటుంబాన్ని మన్నె సుబ్బారెడ్డి పరామర్శించారు. కొన్ని నెలల క్రితం రామకృష్ణారెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# డోన్ లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.







**డోన్ టౌన్, ఆగస్టు 19,(సీమ కిరణం న్యూస్):** బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా డోన్ ఫోటోగ్రాఫర్ ప్రెసిడెంట్ భాస్కర్ అధ్యక్షతన ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు, బ్రెడ్ లు పంచిపెట్టిన జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ ఫ్రాన్స్ కు చెందిన లూయిస్ జాకస్ -మండే డాగురే 1837లో ఫోటోగ్రఫీ ప్రాసెస్ ను కనుగొన్నారని, 1839 జనవరి 9న ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ డాగ్యూరే టైప్ ప్రాసెస్ ను అధికారికంగా ప్రకటించిందన్నారు.1839 ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం ఫోటోగ్రఫీపై పెటెంట్ హక్కులను కొనుగోలు చేసిందన్నారు. ఇండియాలో 1857 వరకు ఫోటోగ్రఫీ అందుబాటులోకి రాలేదని కేవలం బ్రిటిష్ రాజులు, జమీందారులు, సిపాయిలు మాత్రమే దీనిని ఉపయోగించేవారని, 1977 నుంచి ఇండియాలో ఫోటోగ్రఫీ సామాన్యులకు అందుబాటులోకి వచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి శీను, జహీర్, గుండాల జగన్, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, రఫీ పురుషోత్తం, రాము ,శర్మ ,ఇతర ఫోటోగ్రాఫర్లు మరియు వీడియో గ్రాఫర్లు సభ్యులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ముద్దాయి అరెస్టు కత్తి స్వాధీనం



**కర్నూలు క్రైమ్, ఆగస్టు 19, (సీమకిరణం న్యూస్) :** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, కర్నూలు డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర ఆధ్వర్యంలో హత్యాయత్నం కేసులో ముద్దాయి ఫయాజ్ బాష ఏ ఫయాజ్ (29)ను పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. కర్నూలు 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిత్తారి వీధిలో ఫిర్యాదుదారుడి ఇంటి వద్ద ఈ నెల 17న అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ఫయాజ్ బాష, షేక్ షఫీపై చంపాలనే ఉద్దేశంతో కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో షేక్ షఫీ తలకు బలమైన రక్త గాయం, చేతికి గాయాలయ్యాయి. షేక్ ముంతాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ.83/2026 ఖ/o 109(1), 79, 351(2) దీచీూ కింద కేసు నమోదు చేశారు. ముద్దాయి కోసం కర్నూలు 1 టౌన్ సీఐ జి. మారుతి శంకర్, ఎస్ఐ పి. మహమ్మద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఈ నెల 18న సాయంత్రం 6 గంటల సమయంలో కర్నూలు టౌన్ పరిధిలోని కల్లూరు దర్వాజా హంద్రీ బ్రిడ్జి వద్ద ఫయాజ్ బాషను అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. కేసును సత్వరం ఛేదించిన డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర, సీఐ జి. మారుతి శంకర్, ఎస్ఐ పి. మహమ్మద్ అలీ ఖాన్‌తో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు.

# ఆగని సూచీల పరుగు

## 85,836 వద్దకు సెన్సెక్స్, 26,216కి నిఫ్టీ
## చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరుకున్న సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ల ర్యాలీ నిరాటంకంగా కొనసాగుతున్నది. గురువారం మరో ఉన్నత శిఖరాలను అధిగమించింది. బ్యాంకింగ్ షేర్లు ఇచ్చిన దన్నుతోపాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలతో సెన్సెక్స్ 86 వేల పాయింట్లకు చేరువైంది. నెలవారీ డెరివేటివ్ కాంట్రాక్టు గడువు ముగుస్తుండటంతో మదుపరులు ఎగబడి కొనుగోళ్లు జరిపారు. దీంతో ఇంట్రాడేలో 86 వేల పాయింట్లకు చేరువలో వచ్చిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 666.25 పాయింట్లు అధిగమించి 85,836.12 వద్ద ముగిసింది. ఇది కూడా సూచీలకు గరిష్ఠ స్థాయి ముగింపు కావడం విశేషం. ఆరో రోజూ నిఫ్టీది అదే జోరు వరుసగా ఆరో రోజు కూడా భారీగా లాభపడిన నిఫ్టీ.. రికార్డు గరిష్ఠ స్థాయికి చేరుకున్నది. ఇంట్రాడేలో 246.75 పాయింట్లు లాభపడిన సూచీ.. చివర్లో మార్కెట్ ముగిసే సమయానికి 211.90 పాయింట్లు ఎగబాకి 26,216.05 వద్ద స్థిరపడింది.

**టాప్ గెయినర్‌గా మారుతి**

దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం మారుతి సుజుకీ షేరు అత్యధికంగా లాభపడింది. కంపెనీ షేరు ధర 5 శాతం లాభపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు టాటా మోటర్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, నెస్లె షేర్లు కూడా అత్యధికంగా లాభపడిన షేర్లలో ఉన్నాయి.

# లైఫ్ సైన్సెస్‌లోకి 10 వేల కోట్లు: మంత్రి శ్రీధర్‌బాబు



గత నాలుగేండ్లలో లైఫ్ సైన్సెస్ రంగంలోకి రూ.10 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. గురువారం మంత్రి హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన 'ఇండియా ల్యాబ్ ఎక్స్‌పో-2024ను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..లైఫ్ సైన్సెస్, మెడ్ టెక్ స్టార్టప్‌లలో తెలంగాణ వాటా 19 శాతంగా ఉన్నదని, దేశీయంగా ఉత్పత్తి అవుతున్న ఔషధ, ఎగుమతుల్లో రాష్ట్ర వాటా 40 శాతంగా ఉండటంతో రాష్ట్రం ఫార్మా తయారీ హబ్‌గా ఎదుగుతున్నదన్నారు. చిన్న, మధ్యతరహ పరిశ్రమల స్థాపనకు రాష్ట్రం అత్యంత అనుకూలంగా ఉన్నదని, మానవ వనరులకు కొదవే లేదని వెల్లడించారు. జినోమ్ వ్యాలీ నాలుగో దశ విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయని చెప్పారు.

# 6 కాదు.. 3 రోజులే

## డెట్ సెక్యూరిటీల పబ్లిక్ ఇష్యూ
## లిస్టింగ్ సమయాన్ని తగ్గించిన సెబీ

డెట్ సెక్యూరిటీస్ పబ్లిక్ ఇష్యూ, నాన్-కన్వర్టబుల్ రిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్ల లిస్టింగ్‌కున్న సమయాన్ని 3 రోజులకు తగ్గించాలని మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ నిర్ణయించింది. ప్రస్తుతం ఇది 6 రోజులుగా ఉన్నది. పబ్లిక్ ఇష్యూ జారీదారులు నిధులను మరింత త్వరగా అందిపుచ్చుకోవడానికి ఇది దోహదం చేయనున్నది.ఈ ఏడాది నవంబర్ 1 నుంచి కొత్త టైమ్‌లైన్స్ అమల్లోకి రానున్నాయి. అయితే తొలి ఏడాది ఈ టైమ్‌లైన్‌ను ఇష్యూయర్స్ పాటించవచ్చు లేదా పాటించకుండా ఉండవచ్చు. కానీ వచ్చే ఏడాది నవంబర్ 1 నుంచి మాత్రం తప్పక పాటించాల్సిందేనని సెబీ తాజాగా స్పష్టం చేసింది.రామగుండం ఎన్టీపీసీకి ఎనర్జీ లీడర్‌షిప్ అవార్డులు జ్యోతినగర్, సెప్టెంబర్ 26: రామగుండం ఎన్టీపీసీకి ఇంధన ఉత్పాదకత, సంరక్షణ, పరిరక్షణల్లో మూడు ఎనర్జీ లీడర్‌షిప్ అవార్డులు లభించాయి. న్యూఢిల్లీలో జరిగిన ఎకనామిక్ టైమ్స్ ఎనర్జీ లీడర్‌షిప్ అవార్డ్స్-2024లో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చేతులమీదుగా సంస్థ ఈడీ కేదార్ రంజన్‌పాడు అవార్డులను అందుకున్నారు. విద్యుత్తు, పునరుత్పాదకత, ఇండస్ట్రియల్ విభాగాల్లో ఇవి దక్కాయి.

**ఆజియోలో హెచ్‌అండ్‌ఎం**

రిలయన్స్ రిటైల్‌కు చెందిన ప్రీమియం ఫ్యాషన్ ఈ-టెయిలర్ ఆజియో.. స్వీడన్ ఫ్యాషన్ దిగ్గజం హెచ్‌అండ్‌ఎంతో జట్టు కట్టింది. దీంతో ఆజియో వేదికపై ఇక హెచ్‌అండ్‌ఎం బ్రాండ్ ఉత్పత్తులు లభించనున్నాయి. ఉమెన్స్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్, హోం డెకరేషన్ తదితర 10వేల కలెక్షన్స్‌ను ఆజియోపై హెచ్‌అండ్‌ఎం పెడుతున్నది. ఈ పండుగ సీజన్‌లో సరసమైన ధరలకు నాణ్యమైన బ్రాండెడ్ ఉత్పత్తులను కొనుగోలుదారులు ఆజియో ద్వారా అందుకోవచ్చన్న విశ్వాసాన్ని సదరు సంస్థలు గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వ్యక్తం చేశాయి.

# ఇండిగో సీఓఓగా ఇసిడ్రో
## పార్కెరస్ నవంబర్ నుంచి బాధ్యతల స్వీకరణ




దేశీయ విమానయాన సంస్థ ఇండిగో కొత్తగా ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) ఇసిడ్రో పార్కెరస్‌ను నియమించింది. ఈ ఏడాది చివరిలో రిటైర్ కానున్న వూల్ఫ్ గాంగ్ ప్రోక్ స్కార్ స్థానంలో ఇసిడ్రో పార్కెరస్‌ను నియమించినట్లు గురువారం తెలిపింది. రెగ్యులేటరీ అనుమతుల తర్వాత ఇసిడ్రో పార్కెరస్ నియామకం నవంబర్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తుందని వెల్లడించింది. ఇసిడ్రో పార్కెరస్‌కు పౌర విమానయాన రంగంలో ఆపరేషన్స్, కమర్షియల్, వ్యూహం, ఆర్థికాంశాల్లో 25 ఏండ్ల అనుభవం ఉంది. గత ఏప్రిల్ లో ఇండిగోలో చేరారు. అప్పటి నుంచి ఇండిగో చీఫ్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్‌గా పని చేస్తున్నారు. ఇండిగోలో చేరడానికి ముందు ఇసిడ్రో పార్కెరస్.. యూరోపియన్ విమానయాన సంస్థ వోలోటీ సీఓఓగా పని చేశారు. అంతకు ముందు మెకెన్సీ, ఉరాలిటా సంస్థల్లో పని చేశారని ఇండిగో తెలిపింది.ప్రస్తుతం ఇండిగో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ప్రోక్ స్కావేర్ ఏడేండ్లుగా సేవలందిస్తున్నారు. 2018లో ఇండిగోలో చేరడానికి ముందు ప్రస్తుతం నేలకు పరిమితమైన గోఫస్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కం మేనేజింగ్ డైరెక్టర్‌గా 2017 డిసెంబర్ లో వైదొలిగారు. భారత్ పౌర విమానయాన రంగంలో ప్రోక్ స్కావేర్ 15 ఏండ్ల అనుబంధం కలిగి ఉన్నారు. ఇండిగో సుస్థిర వృద్ధిలో ప్రోక్ స్కావేర్ కీలక పాత్ర పోషించారని సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు.

# సీన్ రివర్స్.. హైదరాబాద్‌లో హౌసింగ్ ఆగమాగం

## హైదరాబాద్‌లో ఇండ్లకు తగ్గిన గిరాకీ
## ఈ జూలై-సెప్టెంబర్‌లో అమ్మకాలు 22 శాతం పతనం
## దేశీయ ప్రధాన నగరాల్లో ఇది రెండో అత్యధికం
## అనరాక్ తాజా గణాంకాల్లో వెల్లడి



నిన్న ప్రాప్‌ఈక్విటీ.. నేడు అనరాక్.. రేపు ???. నివేదిక ఏదైనా.. హైదరాబాద్ నిర్మాణ రంగంలో మందగమనం మాత్రం నిజమేనని తెలుస్తున్నాయి. ఏడాది కిందటిదాకా దేశీయ రియల్ ఎస్టేట్‌ను శాసించిన హైదరాబాద్‌లో ఇప్పుడు ఇండ్ల గిరాకీ అంతంతమాత్రం అన్నట్టుగా తయారైంది మరి. అవును.. హైదరాబాద్‌లో ఇండ్లంటే హాట్‌కేకులే. అంతా ఎగబడి కొనేస్తారు. అయితే ఇదంతా గతం. ఇప్పుడు సీన్ రివర్సైంది. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ అనరాక్ తాజాగా విడుదల చేసిన గణాంకాలు ఇందుకు అద్దం పడుతున్నాయి.

**కానరాని డిమాండ్**

ఇండ్ల అమ్మకాల్లో ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై నగరాలను దాటేసి వృద్ధిపథంలో పరుగులు పెట్టిన హైదరాబాద్‌లో ప్రస్తుతం ఆ స్థాయి డిమాండే కనిపించడం లేదు. దేశీయ ప్రధాన నగరాల మాటెలా ఉన్నా.. హైదరాబాద్ రియల్టీ మాత్రం ఎప్పుడూ జోష్‌తోనే ఉండేది. కానీ ఇప్పుడు క్షీణతలో ముందుంటున్నది. నాడు మార్కెట్ పరిస్థితులతో నిమిత్తం లేకుండా హైదరాబాద్‌లో ఇండ్ల కొనుగోళ్లు భారీగా జరిగితే.. నేడు తగ్గుతున్నట్టు స్పష్టంగా తెలుస్తున్నది. గత పదేండ్లలో నిర్మాణ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిన విషయం తెలిసిందే. వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో అవలంభించిన విధానాలూ కలిసొచ్చాయి. హౌసింగ్ మార్కెట్ విపరీతం గా పెరిగిపోయింది. అయితే ప్రభుత్వం మారడంతో మార్కెట్‌లో నిస్తేజం ఆవరించింది. హైడ్రా కూల్చివేతలతో ఇది పతాక స్థాయికి చేరిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**కోల్‌కతా తర్వాత..**

హైదరాబాద్‌సహా టాప్-7 నగరాల రియల్టీపై గురువారం అనరాక్ ఓ డాటాను విడుదల చేసింది. ఇందులో ఈ జూలై-సెప్టెంబర్‌లో గృహ విక్రయాలు గతంతో పోల్చితే 22 శాతం పడిపోయినట్టు తేల్చింది. కోల్‌కతా (25 శాతం) తర్వాత ఇదే అత్యధికం. పోయినసారి 16,375 యూనిట్ల అమ్మకాలు జరిగితే.. ఈసారి అవి 12,735 యూనిట్లుగానే ఉన్నాయన్నది.

# పండుగ సీజన్.. 78 వేలకు బంగారం

## మరో రూ.400 పెరిగిన తులం విలువ
## రికార్డు స్థాయికి దూసుకుపోయిన ధర

బంగారం ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు ఎన్నడు లేని గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో దేశీయంగా వరుసగా రెండోరోజూ రూ.78 వేల మార్క్‌ను అధిగమించాయి. దేశ రాజధాని ఢిల్లీలో తులం పుత్తడి ధర రూ.400 ఎగబాకి రూ.78,250 పలికింది. పండుగ సీజన్ కూడా తొడవడంతోపాటు గ్లోబల్ మార్కెట్లో ధరలు పుంజుకోవడం వల్లనే ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది.ధవారం గోల్డ్ ధర రూ.77,850 పలికింది. బంగారంతోపాటు వెండి ధరలు మరింత అధికమయ్యాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి మద్దతు లభించడంతో కిలో వెండి రూ.1,000 అధికమై రూ.94 వేలకు చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ గోల్డ్ ధర రూ.77,020 వద్ద కొనసాగుతుండగా, 22 క్యారెట్ ధర రూ.70,600 వద్ద ఉన్నది. కిలో వెండి ధర రూ.1,01,000కి చేరుకున్నది. మరోవైపు, అంతర్జాతీయ మార్కెట్లైన కోమెక్స్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,701.20 డాలర్లకు చేరుకోగా, వెండి 32.86 డాలర్ల వద్ద ఉన్నది.ద్రవ్యోల్బణం కట్టడి చేయడానికి ఇప్పటి వరకు వడ్డీరేట్లను పెంచుకుంటూ పోయిన పలు సెంట్రల్ బ్యాంక్‌లు ప్రస్తుతం వడ్డీరేట్లలో కోతలు పెడుతుండటం, దీనికి తోడు పశ్చిమాసియా దేశాల్లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం కూడా పసిడికి డిమాండ్ నెలకొన్నదని బులియన్ వర్తకులు వెల్లడించాయి. రూపాయితో పోలిస్తే డాలర్ విలువ క్రమంగా పడిపోతుండటం కూడా మరో కారణమన్నారు.



**దీపావళి వరకు ఇదే స్థాయిలో..**

ప్రస్తుతం రికార్డు స్థాయిలో పెరిగిన ధరలు దీపావళి నాటికి 76-78 వేల స్థాయిలోనే ఉండనున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ కమోడిటీ హెడ్ అనూజ్ గుప్తా తెలిపారు. ఫెడ్ వడ్డీరేట్లు తగ్గించినప్పటీ నుంచి పుత్తడి ధర దూసుకుపోతున్నదన్నారు. అయినప్పటికీ ఈ ఏడాది బంగారం ధరలు 27 శాతం వరకు పెరగడంతో కొనుగోళ్లు నిలిచిపోయాయన్నారు. అలాగే వెండి రూ.92-95 వేల స్థాయి లో ఉంటుందని అంచనావేస్తున్నారు.

# ఐ-ఫోన్లపై భారీ డిస్కౌంట్లు
# ఫ్లిప్‌కార్ట్ అమెజాన్ ల్లో ఇవీ రాయితీ ధరలు

ఆపిల్ ఐ-ఫోన్ అంటే ఎవరికైనా ఇష్టమే.. ఈ గ్లోబల్ టెక్ దిగ్గజం తయారు చేసే ఐ-ఫోన్లు భారీ ధరలతో వస్తుంటాయి. కానీ డిస్కౌంట్ ధరలపై అందుబాటులోకి వస్తే సొంతం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ భావిస్తుంటారు. ప్రస్తుతం పండుగల సీజన్ సందర్భంగా ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్ ఫ్లిప్ కార్ట్, అమెజాన్ ఆఫర్లు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో ఆపిల్ ఐ-ఫోన్లపై డిస్కౌంట్ ఎంత లభిస్తుందో తెలుసుకుందామా..ఈ నెల తొమ్మిదో తేదీన ఐ-ఫోన్ 16 సిరీస్ ఫోన్ల ఆవిష్కరణ సందర్భంగా ఐ-ఫోన్ 15 ధర భారీగా తగ్గించింది ఆపిల్. ఐ-ఫోన్ 16 ఫోన్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.69,900 కాగా, ఫ్లిప్ కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ లో రూ.54,999లకే అందుబాటులో ఉంది. దీనికి తోడు ఎక్స్ఛేంజ్ ఆఫర్ కింద మరో రూ.3,000, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కార్డుతో కొనుగోలు చేస్తే రూ.2000 రాయితీ పొందొచ్చు. అంటే రూ.49,999లకే ఐ-ఫోన్ 15 సొంతం చేసుకోవచ్చు.ఆపిల్ ఐ-ఫోన్ 15 ప్రో ఫోన్ రూ.1,34,000 నుంచి రూ.99,999లకు దిగి వచ్చింది. ఇన్ స్టంట్ క్యాష్ బ్యాక్ రూ.5000, ఎక్స్ఛేంజ్ బోనస్ రూ.5000 కలుపుకుని రూ.89,999లకు లభిస్తుంది. ఇక ఐ-ఫోన్ 15 ప్రో మ్యాక్స్ ఫోన్ లాంచింగ్ ధర రూ.1,59,900 నుంచి రూ.1,09,999లకు దిగి వచ్చింది.




**ఐ-ఫోన్ 13 ఫోన్‌పై ఇలా డిస్కౌంట్**

మూడేండ్ల క్రితం ఆపిల్ ఐ-ఫోన్ 13 ఫోన్ మార్కెట్లో ఆవిష్కరించారు. దీని లాంచింగ్ ధర రూ.59,600. అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ 2024లో రూ.41,999లకే ధర తగ్గించారు. ఎస్బీఐ కార్డులతో కొనుగోలు చేస్తే రూ.1,250 డిస్కౌంట్ లభిస్తుంది. ఈఎంఐ ఆప్షన్ ద్వారా కొనుగోలు చేసే వారికి మరో రూ.2,000 డిస్కౌంట్ అందిస్తుంది. అంటే రూ.38,749లకే లభిస్తుంది ఫోన్.

**విజయా సేల్స్, రిలయన్స్ డిజిటల్‌లో డిస్కౌంట్లు ఇలా**

ప్రస్తుతం క్రోమాలో ఐ-ఫోన్ 13 ఫోన్ రూ.49,900లకు లభిస్తుంది. విజయ్ సేల్స్ కింద ఐ-ఫోన్ 13 ఫోన్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.48,900లకు సొంతం చేసుకోవచ్చు. ఫ్లిప్ కార్ట్, రిలయన్స్ డిజిటల్ సేల్ లో రూ.49,900 పలుకుతుంది. ఈ ధరలతో పోలిస్తే ఐ-ఫోన్ 13 ఫోన్ మీద అమెజాన్ భారీ డిస్కౌంట్ అందిస్తోంది.


# ఈ లావాదేవీలకు ఈ నెల 30
# చివరి తేదీ లేదంటే మీకే నష్టం

ప్రతి నెలలో వడ్డీ రేట్లతోపాటు అనేక ఆర్థిక లావాదేవీలు జరుగుతుంటాయి. ఈ క్రమంలో ఈ నెలలో ముగియనున్న కీలక వడ్డీ రేట్ల స్కీంలతోపాటు అనేక అంశాలు ఉన్నాయి. ఆ వివరాలేంటో ఇక్కడ చుద్దాం.దేశంలో ప్రతి నెల ఆర్థిక లావాదేవీలు, బ్యాంకుల క్రెడిట్ కార్డు చెల్లింపులు, నిబంధనల మార్పు వంటి అంశాలు అనేకం ఉంటాయి. ఈ క్రమంలోనే ఆదాయపు పన్ను శాఖ సెప్టెంబర్ 2024కి సంబంధించిన కీలక గడువులు ఈనెల 30తో పూర్తి కానున్నాయి. అయితే కొత్తగా ఎలాంటి నిబంధల గడువు ముగియనుంది. ఏ స్కీమ్స్ గడువు పూర్తి కానుందనే వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

**ఇండియన్ బ్యాంక్**

ఇండియన్ బ్యాంక్ ప్రస్తుతం ఈ నెలలో ప్రత్యేక %ఖీణ% వడ్డీ రేట్లను అందిస్తుంది. ఈ వడ్డీ రేట్లు ఈనెల చివరి వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. వాటిలో 300 రోజులలో సాధారణ ప్రజలకు 7.05%, సీనియర్‌లకు 7.55%, సూపర్ సీనియర్ సిటిజన్‌లకు 7.80% వడ్డీ రేట్లను అందిస్తున్నారు. ఇక 400 రోజుల పాటు %ఖీణ%లో సాధారణ ప్రజలకు 7.25%, సీనియర్‌లకు 7.75%, సూపర్ సీనియర్ సిటిజన్‌లకు 8.00% వడ్డీ రేట్లను అందిస్తున్నారు. వీటి చివరి తేదీ సెప్టెంబర్ 30, 2024. అంతకుముందు తేదీ జూన్ 30, 2024.ఇక బ్యాంక్ 300 రోజులు, 375 రోజులు, 444 రోజుల ప్రత్యేక కాలపరిమితి ఉత్సవ్ %ఖీణ%లను అందిస్తున్నారు. సాధారణ పౌరులకు 300 రోజులలో మెచ్యూర్ అయ్యే ఉత్సవ్ %ఖీణ%లపై బ్యాంక్ 7.05% అందిస్తుంది. దీనిలో సీనియర్ సిటిజన్లు 7.55% పొందుతారు. ఇక 375 రోజులలో మెచ్యూర్ అయ్యే ఉత్సవ్ %ఖీణ%లపై 7.15% వడ్డీ రేటును అందిస్తుండగా, సీనియర్ సిటిజన్లు 7.65% పొందుతారు. వీటి గడువు జూన్ 30 వరకు ఉండగా, ఇటీవల సెప్టెంబర్ 30 వరకు పొడిగించారు.

**ఫైనాన్షియల్ డెడ్ లైన్**




మరోవైపు ఆగస్టు, 2024 నెలలో సెక్షన్ 194-%ఞూ% కింద మినహాయించబడిన పన్నుకు సంబంధించి చలాన్ కమ్ స్టేట్‌మెంట్‌ను అందించడానికి గడువు తేదీ సెప్టెంబర్ 30, 2024 ఆగస్టు, 2024 నెలలో సెక్షన్ 194-%×దీ% కింద మినహాయించబడిన పన్నుకు సంబంధించి చలాన్-కమ్-స్టేట్‌మెంట్‌ను అందించడానికి గడువు తేదీ సెప్టెంబర్ 30, 2024 ఆగస్టు, 2024 నెలలో సెక్షన్ 194%వీ% కింద మినహాయించబడిన పన్నుకు సంబంధించి చలాన్-కమ్-స్టేట్‌మెంట్‌ను అందించడానికి గడువు తేదీ సెప్టెంబర్ 30, 2024 ఆగస్టు, 2024 నెలలో సెక్షన్ 194%వా% (నిర్దిష్ట వ్యక్తి ద్వారా) కింద మినహాయించబడిన పన్నుకు సంబంధించి చలాన్-కమ్-స్టేట్‌మెంట్‌ను అందించడానికి గడువు తేదీ సెప్టెంబర్ 30, 2024 కార్పొరేట్ అసెస్సీ లేదా నాన్ కార్పొరేట్ మదింపుదారుల విషయంలో 2024-25 అసెస్‌మెంట్ సంవత్సరానికి సెక్షన్ 44%బూదీ% కింద ఆడిట్ నివేదికను దాఖలు చేయడానికి కూడా గడువు తేదీ ఈ నెలనే లాస్ట్ గత సంవత్సరం ఆదాయాన్ని వచ్చే ఏడాది లేదా భవిష్యత్తులో వర్తింపజేయడానికి సెక్షన్ 11(1)కి వివరణ కింద అందుబాటులో ఉన్న ఎంపికను అమలు చేయడానికి ఫారమ్ 9%ూ%లో దరఖాస్తు ఈ నెలలోనే సమర్పించాలి సెక్షన్ 10(21) లేదా సెక్షన్ 11(1) (నవంబర్ 30, 2024లోపు రిటర్న్ చెల్లించాల్సి ఉంటే) భవిష్యత్తులో దరఖాస్తు కోసం ఆదాయాన్ని సేకరించేందుకు ఫారమ్ 10లోని స్టేట్‌మెంట్ ప్రకారం ట్రస్టులు, సంస్థలు, విశ్వవిద్యాలయాలు లేదా ఆసుపత్రులు ఫారమ్ 10%దీ/10దీదీ%లో ఆడిట్ నివేదికను ఈనెలలోనే అందించాలి.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com